మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ రసాభాస

మల్కాజిగిరి, డిసెంబర్ 2: మల్కాజిగిరి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ రసాభాసగా మారింది. మాట్లాడడానికి అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన మల్కాజిగిరికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళ కాద్యర్శి బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడుతుండగానే కాంగ్రెస్ నాయకులు మైకును లాగేసినని బడా నేతలపై కస్సుబుస్సులాడారు. మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అంటూ గోవిందమ్మ ప్రశ్నించారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్, జీఎన్‌వీ సతీష్ కుమార్, బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీ నివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ఆర్ ప్రసాద్, బా బు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు, ఫరీద్, సం పత్ గౌడ్, ప్రవీణ్, వినోద్, ఇందిరా ప్రియదర్శిని, చెన్నారెడ్డి, రాజు, బాలరాజు యాదవ్, ఆగమయ్య, ఫరూఖ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆశా వర్కర్లు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 2: ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం, కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా వర్కర్లకు లెప్రసీ, టీబీ, పల్స్ పోలియో తదితర బిల్లులు పెండింగులో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలన్నారు. డిసెంబర్ 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే లెప్రసీ సర్వే బిల్లులను చెల్లించాలని, ఆశా వర్కర్లపై అధికంగా ఒత్తిడి ఉంటుందని టార్గెట్లు తీసేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు మహాలక్ష్మి, ప్రేమలత, పద్మ, అనూష, దుర్గ, కవిత, రెహనా, సరస్వతి, సాజీర, తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆశా వర్కర్ల సంఘం నాయకురాళ్లు హేమలత, రేవతి, కల్యాణి, సభ్యులు యాదమ్మయ శంకరమ్మ, భాగమ్మ, సరిత, శోభ, శశికళ, రాజలక్ష్మి, ప్రవీణ, లలిత, కవిత, జ్యోతి, అనిత పాల్గొన్నారు.

నిరసనను రాజకీయం చేయొద్దు

- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఒకేసారి షురూ అయ్యాయి
- తెలంగాణ రాష్ట్ర ఆటో, టాక్సీ, వ్యాన్, క్యాబ్ డ్రైవర్ సంఘాల జేఏసీ
- డిసెంబర్ 7న వాహనాల బంద్‌కు పిలుపు.. అదే రోజు ఇందిరా పార్క్‌లో బహిరంగ సభ
- అన్నీ పార్టీల మద్దతుకు సన్నాహాలు
- సీపీఐ ఎమ్మెల్యేను కలిసి సమస్యలు వివరించిన జేఏసీ

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆటో జేఏసీ నేతలు

సిటీబ్యూరో, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ)/ హిమాయత్‌నగర్: డిసెంబర్ 7న రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, టాక్సీ, వ్యాన్, క్యాబ్‌ల బంద్ నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆటో, టాక్సీ, వ్యాన్, క్యాబ్ డ్రైవర్ల సంఘాల జేఏసీ నాయకులు వెంకటేశం, వేముల మారయ్య, సత్తిరెడ్డి తెలిపారు. బంద్‌కు అన్నీ పార్టీల మద్దతును కోరుతూ సంబంధిత పార్టీ నాయకులను కలిసి ఆటో డ్రైవర్ల సమస్యలన్నింటిని వివరిస్తున్నామని చెప్పారు. అన్ని పార్టీల మద్దతు కోరడంలో భాగంగా సోమవారం సీపీఐ ఎమ్మెల్యే సాంబ శివరావును కలిసి డ్రైవర్ల సమస్యలు వివరించామన్నారు. డిసెంబర్ 7న సుందరయ్య పార్కు నుంచి ఇందిరా పార్కు వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు, అన్ని పార్టీలను సభకు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు మొదలయ్యాయని చెప్పారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీ కూడా ఇప్పటికీ ఇవ్వలేదని మారయ్య వాపోయారు. తమ న్యాయమైన డిమాండ్లపై నిరసన వ్యక్తం చేస్తే రాజకీయ కోణంలో ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. ఎలాంటి రాజకీయ కోణంలో తమ నిరసనను ప్రభుత్వం చూడొద్దని సూచించారు. మహా లక్ష్మి పథకం వలన నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. ఏడాదికి డ్రైవర్లకు రూ.15 వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓలా, ఊబర్, ర్యాపిడో అక్రమంగా నడుస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. యాక్సిడెంట్ బీమాను రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు సైతం వర్తింపజేయాలని కోరారు. 50 ఏండ్లు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్షియర్ల దోపిడీని అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఆటోలు, క్యాబ్‌లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడంలో భాగంగా డ్రైవర్లు అందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని జేఏసీ పిలుపునిచ్చింది.

ఆధునిక విధానంతో క్యాన్సర్‌కు చికిత్స

ఖైరతాబాద్, డిసెంబర్ 2: క్యాన్సర్ వ్యాధి చికిత్స కష్టతరం కాదని, ఆధునిక విధానంతో పూర్తిగా నయమవుతుందని వక్తలు అన్నారు. నిమ్స్, అంకాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో దవాఖానలోని ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన క్యాన్సర్ నెట్స్–2024 సదస్సును డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప ప్రారంభించారు. నిమ్స్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ సదాశివుడు, బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ విజయ్ కుమార్ క్యాన్సర్ వ్యాధి చికిత్సలో వస్తున్న మార్పులపై చర్చించారు. నిమ్స్ దవాఖానలో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పూర్తి స్థాయిలో ఆధునిక చికిత్స అందిస్తున్నామని, దేశంలోని సామాన్యులందరికీ ఈ విధానం అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. వ్యాధిని సమూలంగా నివారించేందుకు పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణులు ఆ వ్యాధి నివారణలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధిపై పరిశోధనలు జరుపుతున్న ఉత్తమ పరిశోధకులకు రూ.5 లక్షల నగదును అందజేస్తారని తెలిపారు.

విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఆహారాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 2: పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉండేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించకుండా నాణ్యత లేని ఆహారం అందిస్తున్నదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కాచిగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, భోజన సౌకర్యాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల ముఖంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతో మాజీ సీఎం కేసీఆర్ దృఢ సంకల్పంతో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, డిసెంబర్ 2: ప్రజల మంచి నీటి సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణిలో సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో సికింద్రాబాద్ జీఎం వినోద్ కుమార్, మల్కాజిగిరి జీఎం సునీల్ కుమార్ లతో సమావేశం నిర్వహించి నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. జోనల్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ నుంచి జెడ్‌టీఎస్ వరకు బాక్స్ డ్రైన్‌ల నిర్మాంచాలని జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గౌతంనగర్ డివిజన్‌లోని రామాంజనేయ నగర్, అయ్యన్‌నగర్, జేఎల్ఎస్ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్‌లకు నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గతంలో రెండు రోజులకు ఒకసారి వచ్చేవని, ప్రస్తుతం, వారం రోజులకు ఒకసారి అది కూడా అరగంట వస్తున్నాయని అన్నారు. ఇదే విశయాన్ని ఎండీ అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. నిధుల కొరతతో కొత్తగా పైపులైన్‌లు వేయడంలేదని, అంతవరకు ఈ సమస్య కొనసాగుతున్నదని అధికారులు పేర్కొన్నారు. వర్షాలు వచ్చిన ప్రతిసారి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని కాలనీలు ముంపునకు గురవుతున్నాయని స్థానికులు ఇబ్బందులను ఏకరువు పెట్టారు. వరద ముంపును పరిష్కరించడానికి బాక్స్ డ్రైన్‌లను నిర్మించి శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. గల్ఫ్ లింక్ కాలనీ, స్వర్ణాంధ్ర కాలనీ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్, రాము యాదవ్ పాల్గొన్నారు.

ఉచితంగా ఫొటోగ్రఫీ డిప్లమా కోర్సు

హిమాయత్‌నగర్, డిసెంబర్ 2: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో ఉచితంగా 3వ బ్యాచ్ ఫొటోగ్రఫీ డిప్లమా కోర్సు నిర్వహిస్తున్నట్లు సిగ్మా అకాడమీ చైర్మన్ ఎంసీ శేఖర్ సోమవారం తెలిపారు. యువత ఫొటోగ్రఫీ నేర్చుకోవడం పట్ల ఆసక్తి ఉంటే ఈ కోర్సులో చేరి ఉపాధి పొందవచ్చని, ఆరు నెలల పాటు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రాథమికంగా ఫొటోగ్రఫీతో పాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలు, ఆధునాతన సాంకేతికతలు కంపోజిషన్, లైటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోర్సులో ఇప్పటికే సుమారు 600 మంది యువత చేరి అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు సెల్ ఫోన్ నం. 80080 21075 – 70956 92175లలో సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

సీఎం ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 2: విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులను అభ్యసించడానికి స్కాలర్‌షిప్(ఆర్థిక సహాయం) మంజూరు కోసం అర్హత గల మైనారిటీ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.వీణ తెలిపారు. 2024 ఆగస్టు 1వ తేదీ నుంచి 2024 డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రవేశం పొంది అన్ని అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులు WWW.TELANGANA EPASS.CGG.GOV.IN వైబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేస్తుకోవాలన్నారు. హార్డ్ కాపీలు, అవసరమైన పత్రాలను జిల్లా కార్యాలయంలో సమర్పించడానికి 2025 జనవరి 20వ తేదీ అని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నం. 94920 37940, 90001 68256లలో సంప్రదించాలని సూచించారు.

హామీల ఊసెత్తకుండా ప్రజలకు మోసం

కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆర్డీవో కార్యాలయానికి వినతిపత్రం

ఆర్డీవో వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మైలార్‌దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్కా నర్సింహారెడ్డి తదితరులు

మైలార్‌దేవపల్లి, డిసెంబర్ 2: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను మరచి ప్రజలను మోసం చేసిందని మైలార్‌దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డిలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం లేదని రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట్‌రెడ్డిని కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయ్యిందన్నారు. ఆరు గ్యారెంటీలు, 66 హామీలను చెప్పేసి సోనియాగాంధీ సంతకం పెట్టి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిన కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రజలకు చెప్పి మోసం చేసిందన్నారు. ఈ ఆరు గ్యారెంటీలు గాక ఆరు మోసాలుగా మారాయన్నారు. 66 హామీలు కూడా 66 మోసాలుగా మారిన విషయం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో ఇచ్చిన గృహ జ్యోతి, మహాలక్ష్మి, సొంత ఇంటి పథకం, యువతకు ఉపాధి హామీ, వృద్ధులకు అందని చేయూత అనేక హమీలు ఇచ్చి నెరవేర్చకుండా ఏ ఒక్క పథకం కూడా ప్రజల వద్దకు తీసుకురాకుండా ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ప్రజలకు అభివృద్ధి చేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటి వరకు ఏ హామీలు నెరవేర్చారో ప్రభుత్వానికి కూడా స్పష్టత లేదన్నారు. కార్యక్రమంలో అంజన్ కుమార్, బొక్క వేణు గోపాల్, అసెంబ్లీ ఇన్‌చార్జి మల్లేశ్ యాదవ్, మల్లారెడ్డి, కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత, లక్ష్మినారాయణ, బొక్క బాల్‌రెడ్డి, సాబాద విజయ్ కుమార్, అడికే జనార్దన్, మహేశ్ యాదవ్ పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ చౌరస్తాలోని ప్రభుత్వ వైద్య కాలేజీలో సోమవారం నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కోర్సులు, డిప్లమో ఇన్ ఇఇసీజీ టెక్నాలజీ, మెడికల్ స్టెరిలైజేషన్, ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ కోర్సులను ఆన్‌లైన్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి పాల్గొన్నారు.

– చర్లపల్లి, డిసెంబర్ 2;

ప్రజా అర్జీలపై సత్వరమే స్పందించాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో 332 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. గృహ నిర్మాణ శాఖకు 282 దరఖాస్తులు వచ్చినట్టు పేర్కొన్నారు. ప్రజావానికి జిల్లా అధికారుల తప్పుకండా హాజరుకావాలని సూచించారు.

హైడ్రా కమిషనర్ పర్యటన..

బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో రసాయన పైపులైను వెళ్తున్న పై భాగాన్ని ఆక్రమించి కొందరు రేకుల షెడ్ల నిర్మాణాలు చేపట్టారనే ఫిర్యాదు అందడంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దాదాపు 1200 గజాల స్థలంలో నిర్మించిన ఈ రేకుల షెడ్ల కింద నుంచి రసాయన పైపులైను వెళ్తోందని, మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ పరిశీలించారు. తమ వద్ద ఉన్న పత్రాలను హైడ్రా కార్యాలయానికి పంపాలని ఫిర్యాదుదారులకు కమిషనర్ సూచించారు. – బేగంపేట్, డిసెంబర్ 2;

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

సిటీబ్యూరో, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ): డీజిల్, పెట్రోల్ వాహనాల వినియోగం పెరిగి పర్యావరణ సమస్య తలెత్తుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.వెంకట్ అన్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైద్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని చెప్పారు. అడవులను సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదని తెలిపారు. అనంతరం, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ అశ్రిత రెడ్డి, సునీల్ కుమార్, మహమ్మద్ ఒమర్ బీన్ సలేహ్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రజావాణికి 132 దరఖాస్తులు

సిటీబ్యూరో, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో హెడ్ ఆఫీస్, ఆరు జోన్లలో కలిపి మొత్తం 132 ఫిర్యాదులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్లు పాల్గొని పలు సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. 38 ఫిర్యాదులలో టౌన్ ప్లానింగ్ –17, ఏసీ రెవెన్యూ, అడ్మిన్లకు – 4, సీఈ మెయింటనెన్స్, వెటర్నరీ, ఎల్ఏఓలకు –3 చొప్పున, శానిటేషన్, హెల్త్, యూబీడీ, సీఈ ప్రాజెక్టు ఒకటి చొప్పున విన్నపాలు అందాయి. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ఆరు విన్నపాలు రాగా, ఆరు జోన్లలో 94 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కూకట్‌పల్లి జోన్‌లో 65, ఎల్బీనగర్‌లో 10, సికింద్రాబాద్‌లో 8, శేరి లింగంపల్లిలో 7, ఖైరతాబాద్, చార్మినార్ జోన్లలో రెండు చొప్పున ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళినీ పద్మావతి, గీతా రాధిక, పంకజ, రఘు ప్రసాద్, సుభద్రా దేవి, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ ప్రదీప్ కుమార్ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా తెలుగు వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డా.కేఐ, వరప్రసాదరెడ్డికి విశిష్ట పురస్కారం

వర్శిటీ అభివృద్ధికి రూ. కోటి విరాళం అందించిన డా. కేఐ వరప్రసాదరెడ్డి



డా. కేఐ వరప్రసాదరెడ్డికి తెలుగు యూనివర్శిటీ విశిష్ట పురస్కారం ప్రదానం చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులు

దుండిగల్, డిసెంబర్ 2: బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సోమవారం 39వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. తెలుగు భాష, సాహిత్యం, లలిత కళలు, సాంస్కృతిక రంగాల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం ప్రతియేటా వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆయా రంగాలకు విశేష సేవలందించిన ప్రముఖులకు యూనివర్సిటీ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేస్తుంది. సాంస్కృతిక రంగానికి ఎనలేని సేవలందిస్తున్న శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డా. కేఐ వరప్రసాదరెడ్డికి, 2023 సంవత్సరానికి గాను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ, వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు వర్శిటీ విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. దీంతో పాటు ప్రశంసా పత్రం, రూ.1 లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దేశ విదేశాలలో తెలుగు భాష, సాహిత్యం, లలితకళల ఔన్నత్యాన్ని చాటుతున్న తెలుగు విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్నదని అభినందించారు. ఐటీ, ఫార్మా, సేవా రంగాలలో ఉపాధి ఉన్నప్పటికీ లలితకళా రంగాలలో కూడా ఉపాధిని పొందే విధంగా తెలుగు విశ్వవిద్యాలయం గొప్ప నైపుణ్య శిక్షణ కేంద్రంగా నిలిచినందుకు సంతోషంగా ఉందన్నారు.

విశ్వవిద్యాలయ అభివృద్ధికి రూ.కోటి విరాళం: డా.కేఐ వరప్రసాద రెడ్డి

పురస్కార గ్రహీత పద్మభూషణ్ డా. కేఐ వరప్రసాద రెడ్డి మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలే మన తెలుగు వారికి బలం, అస్తిత్వం అని వాటిని కాపాడుకోవడానికి, అవి మరింత పరిఢవిల్లడానికి తెలుగు విశ్వవిద్యాలయం అవసరమని అందుకు ప్రభుత్వ సహకారం వాంఛనీయమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అందించిన విశిష్ట పురస్కార నగదుతో పాటు రూ.కోటిని వర్సిటీకి అవసరమయ్యే మౌలిక సదుపాయాల నిర్మాణానికై విరాళంగా అందజేశారు. సంబంధిత చెక్కును మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమక్షంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య నిత్యానందరావుకు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య వి.బాల క్రిష్ణారెడ్డి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు , అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డి, కమిషనర్, ఎండి సాబేర్ అలీలతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జల మండలిలో ఐదుగురు ఉద్యోగుల పదవీ విరమణ



సిటీబ్యూరో, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ): జల మండలి పరిధిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఐదుగురు ఉద్యోగులు సోమవారం పదవీ విరమణ పొందారు. టెక్నికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించిన రవి కుమార్‌తో స